

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## నేనున్నాను..!

- విద్యార్థులకు మంత్రి లోకేష్ భరోసా
- ఫీజు బకాయిలపై త్వరలో శుభవార్త వింటారని హామీ

7



## వచ్చేది..

# డ్రోన్ శకం

- డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్ గేమ్ చేంజర్
- డ్రోన్ సిటీగా అమరావతికి కొత్త ఇమేజ్
- నిపుణుల సూచనలతో త్వరలో డ్రోన్ పాలసీ
- పక్షం రోజుల్లో పాలసీని తెచ్చే యోచన
- జాతీయ క్యాపిటల్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం
- 35 వేలమందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ లక్ష్యం
- ఓర్వకల్లు పార్కులో డ్రోన్ హబ్‌కు 300 ఎకరాలు
- నాలెడ్జ్ ఎకానమీతో దేశానికి ఉజ్వల భవిష్యత్
- ఏ రంగానికైనా.. డేటా ఇప్పుడు సరికొత్త సంపద
- ఏఐ, ఎంఎల్ అనుసంధానంతో విప్లవాత్మక మార్పు
- ఒక కుటుంబం... ఒక పారిశ్రామికవేత్త
- 2047 నాటికి సాధించాలన్నది నా అభిమతం
- డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- అట్టహాసంగా మొదలైన రెండురోజుల సమ్మిట్

2 లో



## వారేవా.. డ్రోన్ షో!

- 5,500 డ్రోన్లతో వినీలాకాశంలో కనువిందు
- చరిత్ర సృష్టించిన జాతీయ సమ్మిట్ -2024
- కృష్ణా తీరంలో డ్రోన్ వెలుగుల విన్యాసాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక సంగీత విభావరి
- ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు, కింజరాపు
- ఐదు గిన్నెస్ రికార్డులు నమోదుచేసిన సమ్మిట్

4 లో





## వన్యప్రాణుల వేటగాళ్లపై కఠిన చర్యలు

- వేట ఘటనలపై నివేదిక ఇవ్వాలి
- చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుతల వేటపై సమగ్ర విచారణ చేపట్టాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

- వివరాలు 10 లో..

## విజయవాడ, విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్టులను పట్టాలెక్కించండి

- విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానించాలి
- అమృత్ -2 పథకం పనులు కొనసాగించండి
- కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఖట్టర్‌కు మంత్రి నారాయణ ప్రతిపాదనలు
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి

8 లో



## సర్టిఫికెట్ల కష్టాలకు టాటా..

# వాట్సప్‌లో ఇస్తుంది మెటా



- మెటా(వాట్సప్)ని ఒప్పించిన ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్
- సర్టిఫికెట్ల జారీ, బిల్లుల చెల్లింపు, ఈ గవర్నెన్స్ సేవలు అందించనున్న మెటా
- యువగళం పాదయాత్రలో సర్టిఫికెట్ల కష్టాలు తప్పిస్తానని మాట ఇచ్చిన లోకేష్
- హామీ ఇచ్చిన 4 నెలల్లోనే కార్యాచరణ
- మెటాతో ఏపీ సర్కారు ఎంవోయూ
- పారదర్శకమైన పౌరసేవలు మరింత సులభతరం

6 లో

## నిర్దేశిత సమయంలో రైల్వే పనులు



- భూసేకరణ సమస్యల పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్
- పనులు జరుగుతున్న ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తి
- 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు రెండేళ్లలో పూర్తి
- రాష్ట్రంలో రైల్వే పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- వివరాలు 7 లో..

## మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం



- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులతో నేరస్తులకు వేగంగా శిక్షలు
- జగన్‌రెడ్డి పాలనలో పోలీసు వ్యవస్థను భ్రష్టుపట్టించారు
- ప్రతిపక్షాలపై వేధింపులకు ఆ శాఖను వాడుకున్నారు
- నేరాంధ్రప్రదేశ్‌గా మార్చి శవరాజకీయాలు చేస్తున్నారు
- హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజం

- వివరాలు 8 లో..

## అమూల్.. జగన్... ఓ లవ్‌స్టోరీ!



- వెయ్యి కోట్ల డెయిరీ ఆస్తులు, రూ.4 వేల కోట్లు దోచిపెట్టారు
- ఆ సంస్థకు ధారాదత్తం చేసిన ఆస్తులను తిరిగి తీసుకోవాలి
- టీడీపీ జాతీయ అధికారి ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

10

## టిడ్కో ఇళ్లపై ప్రశ్నించినందుకు దోపిడీ చేయించాడు



- భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌పై ఫిర్యాదు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదికకు అర్జీల వెల్లువ

9

## ఇంకెంతమంది టీడీపీ నేతలను బలి తీసుకుంటారు?

- జగన్‌రెడ్డి రక్తదాహానికి అంతం లేదా..
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- తిరుపతి జిల్లాలో టీడీపీ నేత హరిప్రసాద్ దారుణహత్యకు ఖండన
- నిందితులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టీకరణ

8

చైతన్యరథం

# వచ్చేది.. డ్రోన్ శకం!






- డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్ గేమ్ ఛేంజర్
- డ్రోన్ సిటీగా అమరావతికి కొత్త ఇమేజ్
- నిపుణుల సూచనలతో త్వరలో డ్రోన్ పాలసీ
- పక్షం రోజుల్లో పాలసీని తెచ్చే యోచన
- జాతీయ క్యాపిటల్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం
- 35 వేలమందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ లక్ష్యం
- ఓర్వకల్లు పార్కులో డ్రోన్ హబ్‌కు 300 ఎకరాలు
- నాలెడ్జ్ ఎకానమీతో దేశానికి ఉజ్వల భవిష్యత్
- ఏ రంగానికైనా.. డేటా ఇప్పుడు సరికొత్త సంపద
- ఏఐ, ఎంఎల్ అనుసంధానంతో విప్లవాత్మక మార్పు
- ఒక కుటుంబం... ఒక పారిశ్రామికవేత్త
- 2047 నాటికి సాధించాలన్నది నా అభిమతం
- డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- అట్టహాసంగా మొదలైన రెండురోజుల సమ్మిట్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఇది భవిష్యత్ నాలెడ్జ్ ఎకానమీలో గేమ్‌ఛేంజర్‌గా అభివర్ణించారు. మంగళవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్స్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్ ను కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టు బడుల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి సీఎం చంద్ర బాబు ప్రారంభించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ 1995లో ఐటీ విధానాన్ని ప్రస్తావించినపుడు చాలా మందికి అర్థంకాలేదని.. సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఐటీ రంగాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని పెద్దఎత్తున ప్రమోట్ చేశామన్నారు. బెంగళూరులో ఐటీ కంపెనీల ఏర్పాటుకు గతంలో పరిస్థితులు అనుకూలంగా ఉండే వని.. తాను వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి హైదరాబాద్‌కు ఐటీ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేశానన్నారు. వాటి ఫలితమే నేడు హైదరాబాద్ ఐటీ అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. పీపీపీ విధా నంలో హైటెక్ సిటీని నిర్మించామని గుర్తు చేసుకుం టూ.. ఆ సమయంలో అమెరికాలో 15 రోజులుపాటు పర్యటించి.. ఐటీ నిపుణులతో సంప్రదించి.. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరామన్నారు.

'టెక్నాలజీలో భారత్ బలమైన దేశమని ఆనాడే చెప్పా. బ్రిటీషర్లు దేశ సంపదను దోచుకున్నా.. ఇంగ్లీష్ ను వదిలివెళ్లారు. నేడు ప్రపంచంలోనే ఇంగ్లీష్ మాట్లా డేవారు ఇండియాలోనే ఎక్కువ మంది. ఇక సున్నాను కనిపెట్టిన భారత్‌లో గణిత మేధావులకు కొదువలేదు. ఐటీ, బయో టెక్నాలజీ, ఫార్మాలో భారతీయుల సామ ర్థ్యాన్ని తక్కువ అంచనా వేయొద్దు. ఇక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో తెలుగు ప్రజలది అందెవేసిన చేయి. అడ్వాన్స్‌డ్ డ్రోన్స్, సీసీ టీవీ కెమెరాలు, యాప్ లు, ఇతర టెక్నాలజీ పరికరాల వినియోగంలో ముందు న్నాం. అందుకే ఐటీగురించి మాట్లాడిన సందర్భాలలో ఉద్యోగాలు చేయడమే కాదు... ఉద్యోగాలిచ్చే స్థాయికి వెళ్లాలని చెప్తుంటాన'ని చంద్రబాబు అన్నారు.

'నాటి ప్రధాని వాజ్‌పేయిని ఒప్పించి ఓపెన్ స్కై పాలసీ తెచ్చేలా కృషి చేశాం. అప్పుడు మొదటిసారి ఎమిరేట్స్ నుండి హైదరాబాద్‌కు విమానం నడిచింది. ఆ సమయంలోనే గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు శ్రీకారం చుట్టాం. 32సార్లు ప్రధాని, విమానయాన శాఖ అధి కారులతో చర్చించాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం తర్వాత హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్, బయో టెక్నాలజీ పార్క్, ఐటీ, ఫార్మారంగాల్లో పెద్ద సంస్థలను తీసుకొచ్చాం. ఇప్పుడు దేశంలోనే హైదరాబాద్ బెస్ట్ నివాసయోగ్య సిటీ అని గర్వంగా చెప్పుకుంటున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'మన దేశానికి ఒక డైనమిక్ ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. ఇండియన్ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. వికసిత్ భారత్ 2047 ద్వారా ఇండియాను ప్రపంచంలో నెంబర్ 1 లేదా 2 స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను బలంగా నమ్ముతున్నాను. నేడు ప్రపంచంలోనే డిజిటల్ కరెన్సీని ఎక్కువగా ఉపయోగించేది భారతీయు లే. జన్ ధన్, ఆధార్ మొబైల్(జామ్) అనుసంధానం చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు'అంటూ అభివృద్ధి పరిణామక్రమాన్ని వివ రించారు. 'రాబోయే కాలమంతా డేటాదే. ఎంత డేటా ఉంటే అంత సంపద. దేశానికి, పెట్టుబడిదారులకు అంత మంచిది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మెషీన్ లెర్నింగ్(ఎంఎల్) ద్వారా నిర్దుష్టమైన సమాచా రాన్ని పొందవచ్చు. డ్రోన్స్‌ను మనం ఎక్కడికైనా పంప వచ్చు.సరైన సమాచారాన్ని పొందవచ్చు'ని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇటీవల విజయవాడ వరదల సమ యంలో బాధితులకు డ్రోన్లు వినియోగించి ఆహారం అందించామని, దేశంలోనే ఇది తొలి ప్రయోగమని చంద్రబాబు అన్నారు. డ్రోన్ల ద్వారా సురక్షితంగా 1.5 లక్షల మందికి ఆహారం అందించామని వివరించారు. డ్రోన్లను సిటీలోకి పంపి ఎంత చెత్త ఎక్కడ పేరుకు పోయిందో సర్వే చేశామని, అలా 20మెట్రిక్ టన్నుల చెత్తను నాలుగు రోజుల్లో తొలగించామన్నారు. రోడ్లు ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో డ్రోన్లు పంపి సమాచారం తెప్పించామని, రోడ్ల పక్క చెత్తను పరిశీలించి శుభ్రం చేయించామని, వరద నీరు బయటకు పోకుండా అడ్డు కున్న డ్రెయిన్ల బ్లాక్‌లను క్లియర్ చేసి నీటిని బయటకు పంపామన్నారు. వీటన్నిటికీ డ్రోన్ టెక్నాలజీని అద్భుతం గా వాడుకున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు.

## డ్రోన్లే.. గేమ్‌ఛేంజర్లు

భవిష్యత్‌లో డ్రోన్లే గేమ్‌ఛేంజర్లు కానున్నాయని చంద్రబాబు అభివర్ణించారు. వ్యవసాయం, మౌలికసదు పాయాల కల్పన తదితరాల్లో వాటిని వినియోగించవచ్చు న్నారు. విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీస్‌కు ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని, ఇదే టెక్నాలజీ సాయంతో నేరగాళ్ల ఆటకట్టిస్తామన్నారు. ప్రతి అంశంలోనూ ఖచ్చితత్వాన్ని సాధించడంతో పాటు చివరి మైలు వరకు అభివృద్ధి,సంక్షేమఫలాలు అందించడంలో టెక్నాలజీని వినియోగించుకుంటామని చంద్రబాబు వివరించారు.

భూసార పరీక్షలు, పురుగుమందుల పిచికారీ, భూ సర్వే,భూసార పరీక్షలు తదితరాలను డ్రోన్ల ద్వారా నిర్వ హించవచ్చు. కనీసం 100 నుంచి 150 వరకు డ్రోన్ అప్లికేషన్లు(డ్రోన్ యూజ్ కేస్‌లు) వినియోగం లక్ష్యంగా పనిచేస్తున్నాం. అప్లికేషన్లను క్షేత్రస్థాయిలో పరీక్షించి ఆయా కంపెనీలకు సరైనవిధంగా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేలా పైలట్ ప్రాజెక్టులకు వీలుకల్పిస్తాం.

నాకు కావాల్సింది డ్రోన్ల ద్వారా అభివృద్ధి.ఇండియాకు రెండంకెల వృద్ధిరేటు సాధించే సత్తా ఉంది. నాలెడ్జ్‌ఎకానమీలో గ్లోబల్‌సర్వీస్‌లు అందించగల సత్తా కూడా మన దేశానికి ఉంది. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచలను తీసుకుని డ్రోన్ పాలసీ ప్రవేశపెడతాం. 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని ఆవిష్కరిస్తాం. కనీసం 35 వేలకు పైగా డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యం. డ్రోన్ సిటీ ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దుతాం.

ఏఐ, ఎమ్ఎల్ ప్రతి ఒక్కరి జీవితాలనూ ప్రభావితం చేస్తాయి. మీ అందరికీ ఒక సూచన ఇస్తున్నా థింక్ గ్లోబల్లీ..యాక్ట్ గ్లోబల్లీ విధానాన్ని అనుసరించాలి.ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ హబ్ కోసం 300ఎకరాలు కేటాయిస్తాం. అక్కడ డ్రోన్ హబ్ ఏర్పాటుచేస్తే పెద్ద నగరాలైన హైదరబాద్, చెన్నై, బెంగళూరు, అమరావతికి దగ్గరగా ఉంటుంది. అక్కడ డ్రోన్ మ్యాను ఫ్యాక్చరింగ్‌కు సహకారం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

నేను డ్రోన్ల తయారీదారులకు కూడా చెప్తున్నా. మీకు నేను అంబాసిడర్‌గా ఉంటాను. మీ మార్కెట్‌ను ప్రమోట్ చేస్తా. నేను చాలామంది ప్రధానులను చూశా ను కానీ టెక్నాలజీని ఇంతగా అర్థం చేసుకునే వ్యక్తి ప్రధాని మోదీ. స్నేహపూర్వక వాతావరణంలో విధానాల రూపకల్పనకు సిద్ధంగా ఉన్నాం.

స్టూడెంట్స్, టీచర్స్, ప్రొఫెసర్స్‌కు కూడా చెప్తున్నా. నాలెడ్జ్ ఎకానమీకి ఇది మంచి సమయం. ప్రతిదీ అదు బాటులో ఉంది. ప్రతిదాన్ని ఎలా వినియోగించు కోవాలో ఆలోచిస్తే ఇండియన్స్‌ను ఎవరూ ఎదుర్కోలేరు. నేడు మన దేశం యువ జనాభా తద్వారా యంగ్ టాలెంట్‌తో తొణికిసలాడుతోంది.

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో భాగస్వాములవుతున్నారు. సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని డ్రోన్‌హబ్‌గా మారుస్తాం. రాష్ట్రంలోని యూని వర్సిటీలు కూడా థియరిటికల్ విద్యకే కాకుండా అప్లి కేషన్స్‌కూ ప్రాధాన్యమివ్వాలి. నవ టెక్ ఆవిష్కరణలు దిశగా యువతను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో 5రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలో హెడ్‌క్వార్టర్ ఉంటుంది. మిగతావి విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో ఏర్పాటు చేస్తున్నాం. 2047నాటికి ఒక కుటుంబం... ఒక వ్యాపారవేత్త ఉండాలన్నది నా అభిమతం.

25 ఏళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ వ్యక్తి ఉండాలని ఆకాంక్షించేవాడిని. అదేవిధంగా ఇప్పుడు చెప్తున్నా, ఒకకుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక స్టార్ట ప్ కంపెనీ ఉండాలని. ఇది విజయవంతమైతే భారత్.. టెక్నాలజీ,గ్లోబల్ సర్వీసెస్‌లో ముందుంటుంది.





# గ్లోబల్ డ్రోన్ హబ్‌గా ఏపీ

విజయవాడ (చైతన్యరథం): సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీతో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి..ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉపయోగపడుతుందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్‌సమ్మిట్-2024లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. ఏపీకి విజనరీ డైనమిక్ లీడర్ చంద్రబాబు ఉన్నారని.. ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఏపీ ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.విజయవాడ వరదల సమయంలో డ్రోన్ల వినియోగంతో అత్యవసర సేవలు అందించడం సరికొత్త విప్లవమన్నారు. రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని.. దేశ వ్యాప్తంగా అందరూ నేడు అమరావతి వైపే చూస్తున్నారన్నారు.



- వరదల సమయంలో డ్రోన్ల వినియోగం సరికొత్త విప్లవం
- 1996లోనే విజన్-2020ని ఆలోచించిన దార్శనికుడు చంద్రబాబు
- సమైక్యాంధ్రలో చంద్రబాబు చర్యలవల్లే వరల్డ్ క్లాస్ సిటీగా హైదరాబాద్
- సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ
- రాబోయే 20 ఏళ్లలో 200కు పైగా విమానాశ్రయాలు
- కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

## ఏపీలో తొలిసారిగా డ్రోన్ సమ్మిట్-2024

'ఢిల్లీ తర్వాత అమరావతిలోనే డ్రోన్ సమ్మిట్-2024 నిర్వహించడం జరుగుతోంది. రెండ్రోజులపాటు నిర్వహించే డ్రోన్ సమ్మిట్‌ను గొప్పగా ప్రారంభించడమే గాక దేశానికే అమరావతిని డ్రోన్ కేపిటల్‌గా చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోన్న ఏపీకి అభినందనలు. 1996లోనే విజన్-2020వైపు అడుగులేసిన దార్శనికుడు చంద్రబాబు. ఇప్పుడు డ్రోన్ల సద్వినియోగంలోనూ అదే దూరదృష్టితో ముందుకెళ్తున్నారు. చంద్రబాబు ఎప్పుడూ భావితరాల భవిష్యత్ గురించే ఆలోచిస్తారని రామ్మోహన్‌నాయుడు కీర్తించారు. సమైక్యాంధ్రలో సీఎం చంద్రబాబు నిర్ణయాల వల్లే హైదరాబాద్ వరల్డ్ క్లాస్ సిటీగా ఆవిర్భవించిందని, యువతరానికి ఆయన ఒక మార్గదర్శి అయితే తనకు మెంటర్‌గా అభివర్ణించారు. 36 ఏళ్లకే నన్ను కేంద్ర కేబినెట్‌కి పంపించారని, యువతను ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారనేందుకు ఇదే మంచి ఉదాహరణ అన్నారు.

## 20 ఏళ్లలో 200కు పైగా విమానాశ్రయాలు

దేశాభివృద్ధికోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి ప్రధాని మోదీ. ఏ దేశం వెళ్లినా భారత్ గురించి, మోదీ పాలనలో సాధించిన అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. పదేళ్ల క్రితం 74వున్న ఎయిర్ పోర్టుల సంఖ్యను 150కి పైగా పెంచారు. రాబోయే 20 ఏళ్లలో 200కు పైగా విమానాశ్రయాలు వస్తాయని, ప్రయాణికుల సంఖ్యను బట్టి ఎయిర్‌పోర్టులు, విమానాలు పెంచుతామన్నారు. డ్రోన్ నిబంధనలను కేంద్రం సులభతరం చేసిందని, డ్రోన్ స్టార్టప్‌లను, యువత పాత్రను కేంద్రం ప్రోత్సహిస్తోందన్నారు.

## చంద్రబాబు చొరవ వల్లే డ్రోన్ సమ్మిట్

ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో డ్రోన్ల టెక్నాలజీ పెరిగింది. నేడు ఎకనమిక్, ఫిజికల్ స్థితిగతులను డ్రోన్స్ మారుస్తున్నాయి, మ్యానుఫ్యాక్చరింగ్ తదితర కీలక రంగాల్లో ఇప్పటికే మార్పులు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో చంద్రబాబు చొరవతోనే అమరావతిలో డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తున్నారు. సరికొత్త సాంకేతికతను వాడుకోవడం గురించి సీఎం నిత్యం చర్చలు జరుపుతుంటారు. తాను కేంద్రమంత్రి అయ్యాక చాలామంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు,హెలీపోర్టుల గురించి అడిగారు. కానీ ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారన్నారు.

## ఏపీలో బెస్ట్ పాలసీ

డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్‌వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చింది. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు.అందుకే..డ్రోన్ టెక్నాలజీ నిపుణులు ముందుకు రావాలని..ఇక్కడ నిర్మాణాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అందరితో మాట్లాడి పాలసీ రూపొందిస్తోందని.. కాబట్టి బెస్ట్ పాలసీ అవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మౌలిక వసతులు, పెట్టుబడుల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎంతో నిబద్ధతతో అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 నిర్వహిస్తోందని., ఇది నాయకుడు పట్టుదలకు నిదర్శనమన్నారు. డ్రోన్ సాంకేతికతకు, డ్రోన్ స్టార్టప్‌లకు రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, డ్రోన్ సాంకేతికతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంసరళీకృత విధానాలను తీసుకొస్తోందన్నారు. పెట్టుబడులను ప్రోత్సహించి, కంపెనీల ఏర్పాటుకు అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు టెక్నాలజీ డ్రోన్స్‌దేనని.. రియల్ టైం గవర్నెన్స్‌లో భూముల సర్వే తదితర రంగాల్లో ఇప్పటికే డ్రోన్లను ఉపయోగించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో డ్రోన్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో యువతను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.

రాష్ట్ర పెట్టుబడులు, మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ అవిష్కరణల్లో ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో అమరావతి డ్రోన్ సదస్సు ఓ మైలురాయిగా అభివర్ణించారు. టెక్నాలజీపరంగా మన భవిష్యత్తు రూపురేఖలు మార్చడంలో డ్రోన్లు కీలకపాత్ర పోషిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా అందించడంలోనూ, విస్తరించడంలోనూ డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందన్నారు. డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ తదితరాలతోపాటు డ్రోన్ టెక్నాలజీ దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు మరింత ప్రభావవంతంగా సేవలు అందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అమరావతి డ్రోన్ సదస్సు కేవలం ఈవెంట్ మాత్రమే కాదని, మొత్తం డ్రోన్ కమ్యూనిటీని ఒకే వేదికపై తీసుకొచ్చే మంచి వేదికన్నారు. వ్యవసాయంతోపాటు మౌలిక వసతులు, విపత్తు నిర్వహణ ఇలా వివిధ రంగాల్లో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగపడే తీరుతెన్నులపై నవ ఆవిష్కరణకు ఇది శ్రీకారం చుడుతుందన్నారు. దార్శనిక ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహణలో భాగస్వామ్యమైనందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రెండు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకుంది. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తిరుపతి ఐఐటీతో అవగాహన ఒప్పందాలు చేసుకుంది. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో చేసుకున్న ఎంఓయూవల్ల ఏపీకి డ్రోన్ రిమోట్ పైలట్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేసే అవకాశం కలుగుతుంది. అలాగే తిరుపతి ఐఐటీని నాలెడ్జ్ పార్టనర్‌గా చేసుకుంటూ మరో ఎంఓయూ కుదుర్చుకుంది. అదే విధంగా సమ్మిట్‌లో డ్రోన్ పాలసీ కాన్సెప్ట్ నోట్‌ను ఆవిష్కరించారు. సదస్సులో కేంద్ర పౌర విమానయాన శాఖ సెక్రటరీ ఉమ్లున్‌మంగ్ ఉల్నమ్, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ స్మిత్ షా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎంతో ఆట్టహాసంగా నిర్వహిస్తోన్న 'అమరావతి డ్రోన్ సమ్మిట్-2024' తొలిరోజు కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యింది.రెండు రోజులపాటు జాతీయ స్థాయిలో ఇది జరగనుండటం తెలిసిందే. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలుంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎస్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు.

















చైతన్యరథం

# వారేవా.. డ్రోన్ షో!



- 5,500 డ్రోన్లతో వినీలాకాశంలో కనువిందు
- చరిత్ర సృష్టించిన జాతీయ సమ్మిట్ -2024
- కృష్ణా తీరంలో డ్రోన్ వెలుగుల విన్యాసాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక సంగీత విభావరి
- ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు, కింజరాపు
- ఐదు గిన్నెస్ రికార్డులు నమోదుచేసిన సమ్మిట్

విజయవాడ(చైతన్యరథం): విజయవాడ కృష్ణాతీరం లేజర్ లైట్ల వెల్తురులో వెలిగిపోయింది. జాతీయ డ్రోన్ సమ్మిట్-2024లో భాగంగా మంగళవారం సాయంత్రం పున్నమి ఘాట్ దగ్గర నిర్వహించిన డ్రోన్ షో అదిరిపోయింది. ముందున్నది డ్రోన్ శకమేనని, భవిష్యత్ గేమ్ ఛేంజర్‌గా డ్రోన్ టెక్నాలజీ ఆవిర్భవించనుందన్న నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ సమ్మిట్ -2024ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో.. ప్రభుత్వ యంత్రాంగం గత పదిహేను రోజులుగా సర్వశక్తులూ ఒడ్డి ఏర్పా ట్లు చేయడం తెలిసిందే. గ్లోబల్ డ్రోన్ హబ్‌గా ఏపీని నిలబెట్టాలన్న తపన.. డ్రోన్ సిటీగా అమరావతికి కొత్త ఇమేజ్ తేవాలన్న సంకల్పం.. కార్యక్రమ నిర్వహణలో స్పష్టంగా కనిపించింది. నిపుణుల సూచనలతో త్వరలో డ్రోన్ పాలసీని సైతం తెస్తామంటూ ప్రభుత్వం ప్రకటిం చడం.. 35వేలమందిని డ్రోన్ పైలెట్లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం.. ఓర్వకల్లు పార్కులో డ్రోన్ హబ్‌కు 300 ఎకరా లు కేటాయించే యోచన.. -వెరసి.. సమ్మిట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యతనిచ్చిందో చెప్పకనే చెప్పింది. ఇక -మంగళవారం ఉదయం కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడితో కలిసి సమ్మిట్‌ను లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు -పున్నమి ఘాట్‌లో లేజర్ వెలుగుల మధ్య నిర్వహించిన రికార్డుస్థాయి డ్రోన్ షోకు ముఖ్య అతిథిగానూ హాజరయ్యారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సూక్ష్మ, చిన్న మధ్య తరహా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, బీసీ సంక్షేమ మంత్రి సవిత.. ముఖ్యమంత్రితో కలిసి ప్రదర్శనను తిలకించారు.

దేశంలోనే తొలిసారి 5,500 డ్రోన్లతో భారీ ప్రదర్శన నిర్వహించడం సమ్మిట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమ్మిట్‌ను సక్సెస్ చేయడానికి భారీగా ప్రచారం చేయడంతో.. డ్రోన్ షోకు సందర్శకులు అంతే భారీగా తరలివచ్చారు. దీంతో కృష్ణాతీరం జనసంద్రమైంది. మరోపక్క విజయవాడ నగరవాసులు డ్రోన్ షో వీక్షించేలా ఐదు ప్రాంతాల్లో భారీ డిస్‌ప్లేలు ఏర్పాటు చేశారు. డ్రోన్ లైటింగ్ ద్వారా ఆకాశంలో వివిధ ఆకృతులు ప్రదర్శించి.. రికార్డు సృష్టించారు. తొలుతగా 1911నాటి భారతదేశ మొదటి వైమానిక పోస్టల్ స్టాంపు, విమానయానం, గౌతమ బుద్ధుడు, భూగోళం మీద భారతదేశం, వివిధ రంగాలలో డ్రోన్ల వినియోగం, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ లోగో, త్రివర్ణ పతాకం ఈ డ్రోన్ల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనతో సందర్శకులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. డ్రోన్ షోను అద్యంతం ఆస్వాదించారు. కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా వెలుగులతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 'కృష్ణం వందే జగద్గురం' శాస్త్రీయ నృత్యం, ఆక్రోబయోటిక్ ప్రదర్శన, కీయోరి బృందం బ్యాండ్ అమితంగా ఆకట్టుకున్నాయి.

అదేవిధంగా కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వరాహ రూపం, బొమ్మ బొమ్మ తై తై, అయిగిరి నందిని మహిషాసుర మర్దిని.., శంభో శివ శివ శంభో.. వంటి భక్తి గీతాలు, ఘల్లు ఘల్లు జోడెద్దుల పరుగు చూడు తందనాన తానా వంటి జానపద నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. జిమ్నాస్టిక్ విన్యాసాలతో యువత నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబును మురిపించింది. పాటకు నృత్యం చేస్తూనే.., గాలిలో పల్టీలుకొడుతూ సాహసోపేతంగా నిర్వహించిన నృత్య కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు సంభ్రమాశ్చర్యాలతో వీక్షించారు.

ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మన దేశాన్ని డ్రోన్ హబ్‌గా తయారు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనకు తొలి అడుగుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు వేయడం శుభ పరిణామమన్నారు. దేశంలోనే మన రాష్ట్రాన్ని డ్రోన్ కేంద్రంగా తయారు చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. డ్రోన్ ఒక యంత్రం కాదని యంత్ర శక్తిని, ఆ శక్తిని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంపరంగా రైతులకు, శాంతిభద్రతల పరంగా పోలీస్ వ్యవస్థకు పాలనకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి ఆలోచన చేశారన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించలేదని, దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ఇటువంటి సమ్మిట్ నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఐటీ హబ్‌గా మన రాష్ట్రంనుండి యువత ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతి పొందుతున్నారన్నారు. అమరావతిలో 300 ఎకరాలు డ్రోన్ సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, ఆ కేంద్రంలో డ్రోన్ సర్టిఫికేషన్ ఫెసిలిటేషన్ ఏర్పాటుకు మినిస్టర్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ సహకరిస్తుందన్నారు. అలాగే అక్కడ మ్యానుఫ్యాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, ఇన్నోవేషన్ సెంటర్ తదితర హబ్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. అతి పెద్ద డ్రోన్ షో నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందడం గర్వంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు.

జాతీయ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన డ్రోన్ హ్యాకథాన్‌లో విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నగదు నజరానా అందజేశారు. ఐదు గిన్నిస్ రికార్డులతో అమరావతి డ్రోన్ షో చరిత్ర సృష్టించింది. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ సృష్టికి, లార్జెస్ట్ ప్లేన్ ఫార్మేషన్, డ్రోన్ల ద్వారా అతిపెద్ద జెండా ప్రదర్శన, ఏరియల్ లోగోతో.. మొత్తం ఐదు ప్రపంచ రికార్డులు జాతీయ డ్రోన్ సమ్మిట్‌లో నమోదయ్యాయి. ఈ డ్రోన్ షో ఐదు ప్రపంచ రికార్డులు నెలకొల్పినట్లు ప్రకటించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు.. రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు అందించారు. కేంద్ర విమానయాన ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ ఎండి కే దినేష్ కుమార్, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ నిధి మీనా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యాన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.







# వారేవా..
# డ్రోన్ షో!


INDIA
POSTAGE


ICAO • OACI • ИКАО








Drone Hackathon 2024
Hackathon Runner
Amaravati Drone Hackathon
Hackathon Winner


Drone Hackathon 2024
Hackathon 2nd Runner





# సర్టిఫికెట్ల కష్టాలకు టాటా..

# వాట్సప్‌లో ఇస్తుంది మెటా

- మెటా(వాట్సప్)ని ఒప్పించిన ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్
- సర్టిఫికెట్ల జారీ, బిల్లుల చెల్లింపు, ఈ గవర్నెన్స్ సేవలు అందించనున్న మెటా
- యువగళం పాదయాత్రలో సర్టిఫికెట్ల కష్టాలు తప్పిస్తానని మాట ఇచ్చిన లోకేష్
- హామీ ఇచ్చిన 4 నెలల్లోనే కార్యాచరణ
- మెటాతో ఏపీ సర్కారు ఎంవోయూ
- పారదర్శకమైన పౌరసేవలు మరింత సులభతరం



ఢిల్లీ(చైతన్యరథం): ఏపీలో పౌర సేవలు, పౌరులకు అవసరమైన వివిధ ప్రభుత్వ సర్టిఫికెట్ల జారీ ఇక సులభతరం కానుంది. హామీల అమలులో రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చూపిస్తున్న వేగం, చిత్తశుద్ధే ఇందుకు ప్రధాన కారణం. ఇందుకోసం ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఇప్పటివరకు క్యాస్ట్, ఇతర సర్టిఫికెట్లు కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, కుళాయి, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత ఏడాది చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సప్‌లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వం లోకి రాగానే.. వాట్సప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని అప్పట్లో యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.

### వాట్సప్ బిజినెస్ ద్వారా..

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరంలేకుండా వాట్సప్ ద్వారాపొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధరకాల బిల్లులు కూడా వాట్సప్ ద్వారా చెల్లించేందుకు మార్గం సుగమం చేస్తున్నారు. ఇందుకోసం వాట్సప్ మాతృసంస్థ మెటాతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వం నుంచి ప్రజలకు పౌర సేవలు వాట్సప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ప్లాట్‌ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలు అవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీలోని 1, జన్‌పథ్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ చేసుకున్నారు.



### మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి: మంత్రి లోకేష్

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే నేడు వాట్సప్‌లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తామని అని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

### ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

హెచ్‌సీఎల్ విస్తరణ, ఫాక్స్‌కాన్, టీసీఎల్ వంటి గేమ్ ఛేంజర్ కంపెనీలను ఏపీకి రప్పించిన లోకేష్, మెటాతో ఒప్పందంతో తానేంటో, తన పనితీరు ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పకనే చెప్పారు. చంద్రబాబు ఈ గవర్నెన్స్ ఆలోచనలను అమలు చేయడంలో లోకేష్ జెట్ స్పీడుతో పనిచేస్తున్నారు. ఢిల్లీ లోని 1, జన్‌పథ్‌లో జరిగిన మెటాతో ఎంఓయూ కార్యక్రమంలో మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, డైరెక్టర్ (పబ్లిక్ పాలసీ) నటాషా, ప్రభుత్వం తరపున ఐఏఎస్ అధికారులు యువరాజ్, ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ పాల్గొన్నారు.

### ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీం

- మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్యరథం): గిరిజన యోధుడు కొమురం భీం జయంతి సందర్భంగా మంగళవారం రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపడానికి, గిరిజనుల హక్కులు కాపాడటానికి 'జల్ జంగిల్ జమీన్' నినాదంతో పోరాడిన యోధుడు కొమురం భీం అని కొనియాడారు. ఆ మహనీయుడికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నానన్నారు.



# వంగవీటి రాధాకు మంత్రి లోకేష్ పరామర్శ

అమరావతి (చైతన్యరథం): ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం పరామర్శించారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్న మంత్రి.. అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగవీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.







చైతన్యరథం

# నిర్దేశిత సమయంలో రైల్వే పనులు

- భూసేకరణ సమస్యల పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్
- రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో ఏర్పాటు
- పనులు జరుగుతున్న ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తి
- నాలుగేళ్లలో డబ్లింగ్ ప్రాజెక్టుల పనుల పూర్తికి లక్ష్యం
- 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు రెండేళ్లలో పూర్తి
- రాష్ట్రంలో రైల్వే పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో చేపట్టిన అన్ని రైల్వే ప్రాజెక్టులు నిర్దేశిత లక్ష్యంతో త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం రూ.72వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర రైల్వే మంత్రి తెలిపారని.. దానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తి చెయ్యాలని సూచించారు. రైల్వేలైన్ల పనులు, భూసేకరణ, ఆర్థిక అవసరాలు వంటి అంశాలపై మంగళవారం సచివాలయంలో రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సీఎం సమీక్షించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. ఆయా ప్రాజెక్టుల్లో జాప్యానికి కారణాలను తెలుసుకుని పరిష్కారాలనూ సూచించారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయని.. నేడు అన్ని ప్రాజెక్టులు వేగంగా పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్రప్రభుత్వ పరంగా భూసేకరణ సమస్యలు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రాజెక్టుల సత్వర పూర్తికి, భూసేకరణ సమస్యల పరిష్కారానికి రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. కోటిపల్లి -నర్సాపూర్ రైల్వే లైన్‌కు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నడికుడి -శ్రీకాళహస్తి మార్గంలో 11 ఎకరాల భూసేకరణకు రూ.20 కోట్లు వెంటనే ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. సత్తుపల్లి - కొవ్వూరు లైన్‌కు భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని ఆదేశించారు. కడప-బెంగళూరు లైన్ అలైన్మెంట్లో మార్పులు జరిగాయని... దీనిపై మరింత చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీఎం అభిప్రాయపడ్డారు. రేణిగుంట- గూడూరు 83కి.మీ 3వ లైన్ పనులు రూ.884 కోట్లతో చేపట్టాలని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 4 నెలల్లో భూసేకరణ పూర్తిచేసి మూడేళ్లలో ప్రాజెక్టుపనులు పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే మొదలై పనులు జరుగుతున్న అన్ని రైల్వే ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తిచెయ్యాలని సీఎం అధికారులకు సూచించారు.అలాగే డబ్లింగ్ పనులు నాలుగేళ్లలో పూర్తి చెయ్యాలన్నారు. గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ పనుల కింద చేపట్టిన 401 కిలోమీటర్ల లైన్ పనులను 12 నెల్లలోనే పూర్తి చెయ్యాలన్నారు. అమృత్ ప్రాజెక్టు కింద కుప్పం రైల్వేస్టేషన్‌ను రూ.6.98కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలపగా... స్టేషన్ డిజైన్లు మెరుగుపరచాలని సీఎం సూచించారు. రూ.433 కోట్లతో విశాఖపట్నం స్టేషన్, రూ.24కోట్లతో విజయవాడ గుణదల స్టేషన్ పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుణదల స్టేషన్ పనులను మార్చినాటికి పూర్తి చేయాలని సీఎం సూచించారు. అలాగే రూ.40కోట్లతో జరుగుతున్న గుంటూరు స్టేషన్ అభివృద్ధి పనులు, కర్నూలు స్టేషన్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. మొత్తం 72స్టేషన్లలో రూ.3,170 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులు రెండున్నరేళ్లలో పూర్తి చెయ్యాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. ఎర్రుపాలెం-అమరావతి - నంబూరు రైల్వేలైన్‌కు రూ.2,239కోట్లు ఖర్చవుతుందని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 390 లెవల్ క్రాసింగ్‌లు ఉండగా... ప్రస్తుతం 83 ఆర్వోబీలు ఉన్నాయని అధికారులు వివరించారు. కొన్నిచోట్ల పనులు జరుగుతున్నాయని... 285 ఆర్వోబీలు మంజూరు కావాల్సి ఉందని అధికారులు వివరించారు. అదేవిధంగా పలు ఇతర కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను అధికారులు సీఎం ముందుంచారు. ఆయా మార్గాలు ఏయే ప్రాంతాల గుండా వెళుతున్నాయనే విషయంలో సీఎం అధికారులతో చర్చించారు. మరికొంత సమగ్ర సమాచారంతో కొత్తలైన్లపై చర్చించాల్సి ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలో రోడ్, రైల్ ఛార్వీలు, ఎయిర్‌నెట్‌వర్క్‌లను అనుసంధానిస్తూ ప్రాజెక్టులు పూర్తి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. దీనికి అనుగుణంగా అధికారులు ప్రాజెక్టుల ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నేనున్నాను..!

- విద్యార్థులకు మంత్రి లోకేష్ భరోసా
- ఫీజు బకాయిలపై త్వరలో శుభవార్త వింటారని హామీ



అమరావతి (చైతన్యరథం): గత జగన్‌రెడ్డి ప్రభుత్వం భారీస్థాయిలో ఫీజు బకాయిలు పెట్టడంతో ఇబ్బందులు పడుతున్న ఇంజనీరింగ్, ఇతర విద్యార్థులకు అండగా తానున్నానంటూ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.ఈ మేరకు మంగళవారం రాత్రి ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.3500కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మంత్రివర్గ సహచరులతో, అధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. త్వరలో శుభవార్త వింటారని విద్యార్థి మిత్రులకు హామీ ఇస్తున్నానన్నారు. విద్యార్థులకు అండగా తానున్నానని ఉద్ఘాటించారు.

## వరద బాధితుల కోసం విరాళాలు

### మంత్రి లోకేష్‌కు అందజేత





అమరావతి (చైతన్యరథం): వరదబాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తూనే ఉన్నారు. ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం కలిసి విరాళాలు అందజేశారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో రూ.7,40,116 విరాళాన్ని అందజేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయాల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు యు.రఘుబాబు ఆధ్వర్యంలో రూ.1,10,000 విరాళం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్డీఆర్ఎఫ్ బలోపేతం దిశగా అడుగులు

- విపత్తుల నిర్వహణ సంస్థను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- ఉత్తరాంధ్రకు భారీవర్ష సూచన నేపథ్యంలో సిద్ధంగా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- అధికారులతో సమీక్షలో హోం, విపత్తుల నిర్వహణశాఖల మంత్రి అనిత



అమరావతి (చైతన్యరథం): ఏపీ ఎస్డీఆర్ఎఫ్ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విపత్తుల సమయంలో అత్యవసర సహాయక చర్యల్లో పాల్గొనే ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సెస్(ఏపీ ఎస్డీఆర్ ఎఫ్) బృందాల పటిష్టతకు కృషి చేస్తామన్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బందికి ప్రతి సంవత్సరం కనీసం 5 విడతలకు తగ్గకుండా వరదలు, తుపానులు, రసాయన ప్రమాదాలు, అగ్ని ప్రమాదాల వంటి అంశాలపై అత్యాధునిక సాంకేతిక శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఎస్డీఆర్ఎఫ్ కమాండెంట్‌ను మంత్రి ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి విపత్తుల వేళల్లో వారి సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకునేందుకు దిశానిర్దేశం చేశారు. సహాయక చర్యల సమయంలో వినియోగించే కొత్త సాంకేతిక పరికరాల జాబితా అందిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సమకూరుస్తామన్నారు. విడతల వారీగా వాటిని కొనుగోలు చేసి అందుబాటులోకి తెచ్చి ప్రమాదాల సమయంలో నష్టనివారణ చర్యలు వేగంగా జరిగేలా సమష్టిగా కృషి చేద్దామన్నారు. తద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించడమే కాకుండా, సహాయక చర్యలకు పట్టే సమయాన్ని చాలా వరకు తగ్గించడం సాధ్యమవుతుందన్నారు. ఉత్తరాంధ్రలో ఈ నెల 24 నుంచి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసినట్లు స్పష్టం చేశారు. అత్యవసర సహాయ చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్ ఆరు బెటాలియన్లలోని 600 మంది సభ్యులతో కూడిన 12 బృందాలు సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లకుండా వర్ష ప్రభావమున్న ప్రాంతాలను ఎప్పటికప్పుడు విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, ఏపీ ఎస్డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్, ఎస్డీఆర్ఎఫ్ డీఐజీ రాజకుమారి, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ వివిఎస్ ప్రసన్న, ఏపీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ డి.మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు దార్శనికతలో డ్రోన్ కేపిటల్‌గా అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో అమరావతి డ్రోన్ కేపిటల్‌గా నిలుస్తుందని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో జరిగిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్-2024' పేరిట జరిగిన కార్యక్రమం దేశంలోనే తొలిసారి అని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత సైతం భాగస్వామ్యమయ్యారు.

# మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులతో నేరస్తులకు వేగంగా శిక్షలు
- జగన్‌రెడ్డి పాలనలో పోలీసు వ్యవస్థను భ్రష్టుపట్టించారు
- ప్రతిపక్షాలపై వేధింపులకు ఆ శాఖను వాడుకున్నారు
- నేరాంధ్రప్రదేశ్‌గా మార్చి శవరాజకీయాలు చేస్తున్నారు
- హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో అధికార ముసుగులో వ్యవస్థలను దుర్వినియోగం చేసిన నేరస్తులు, నేర చరిత్ర కలిగిన వారు కూటమి ప్రభుత్వంపై మాట్లాడటం సిగ్గు చేటని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ విజనరీ చంద్రబాబు తన విజన్‌తో పోలీసువ్యవస్థతో సహా వ్యవస్థలను గాడిలో పెడుతున్నారన్నారు. బాబాయిని చంపించినవారు,గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే ఇప్పుడు మహిళల రక్షణ, శాంతి భద్రతలు అంటూ నేడు నీతిసూక్తులు వల్లించడంసిగ్గుచేటని ధ్వజమెత్తారు. 2014-2019 మధ్య కాలంలో చంద్రబాబు శాంతి భద్రతల రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. సీసీటీఎన్ఎస్‌లో డేటా అప్లోడ్ చేయడంలో దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉంది..జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ ప్రింట్స్ సిస్టం కిట్‌తో అనుమానాస్పదంగా ఉన్నవ్యక్తులను గుర్తించటం సులువయ్యేదని తెలిపారు. జగన్‌రెడ్డి వచ్చాక ఫింగర్ ప్రింట్స్ సిస్టం మెయిం టెనెన్స్ కోసం ఐదేళ్ల కాలానికి రూ.10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థను మూలన పెట్టి ఈరోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. క్రైమ్ స్పాట్ వెహికల్స్, నిందితులను త్వరగా పట్టుకోవటానికి ఉపయోగపడే ఫోరెన్సిక్ కిట్ వీటన్నింటికీ ఐదేళ్ల పాటు డబ్బులివ్వని పరిస్థితి. చంద్రబాబు హయాంలో సుమారు అత్యాధునిక సాంకేతికత కలిగిన 14వేల సీసీ కెమెరాలను ఇన్‌స్టాల్ చేశారు. వీటికి కూడా ఐదేళ్ల కాలం పాటు మెయింటెనెన్స్ లేక అవి పనిచేయని దుస్థితి.ఇంటి చుట్టూ ఫెన్సింగ్‌కు రూ.12కోట్లు దుర్వినియోగం చేశాడు కానీ రాష్ట్రభద్రత కోసం రూ.10కోట్లు ఇవ్వటానికి చేతులు రాలేదని ధ్వజమెత్తారు.

## రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చారు

జగన్‌రెడ్డి పాలనలో పోలీసులకు ఇవ్వాల్సిన డీఏలు, సరెండర్ లీవులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా పోలీసు శాఖకు రూ.700 కోట్లు బకాయిలు పెట్టడమే కాకుండా సీసీ కెమెరాలను కంట్రోల్‌చేసే ఫాల్కన్ వెహికల్స్, హాక్ వెహికల్స్‌ను, ప్రాపర్టీ ఐడెంటిఫికేషన్ సిస్టం, ఈ బీట్స్, సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లు, అప్నా, గ్రేహౌండ్స్ వీటన్నింటినీ నిర్వీర్యం చేశారు. కేవలం అమరావతిలో ఉందన్న అక్కసుతో జగన్‌రెడ్డి ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణాన్ని నిలిపేశారు. పోలీసుస్టేషన్‌లోనే దొంగలు పడ్డ చందాన కర్నూలు జిల్లా తాళ్లూరు పోలీసు స్టేషన్‌లో రూ.75లక్షల విలువైన వెండి మాయం చేశారు. 2019-2024 మధ్య దేశంలో ఎక్కడా డ్రగ్స్, గంజాయి పట్టుబడ్డ మూలాలు లేవు. గత వైసీపీ హయాంలో ఆఫ్ఘనిస్తాన్, బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్. గంజాయి రవాణాలో ఆ పార్టీ నేతల హస్తముంది. సెబ్ పేరుతో కాలయాపన చేసి రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చారు. జగన్‌రెడ్డిచేసిన పాపాలు రాష్ట్రాన్ని శాపంలా వెంటాడుతున్నాయి. నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి. ఆయన ఇంటికి కూతవేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే స్పందించలేదు.జగన్‌రెడ్డి పాలనలో ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద2,04,418 నేరాలు నమోదయ్యాయి. ఐదేళ్ల పాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపైనా స్పందించని వ్యక్తి ఇప్పుడు శవరాజకీయం కోసం పాకులాడటానికి సిగ్గుపడాలి. 21 రోజుల్లో శిక్ష అంటూ చట్ట బద్దతలేని దిశచట్టంతో హడావిడి చేసి 2018లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన ఫోర్త్ లయన్ యాప్ పేరు మార్చి దిశ యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్‌లోడ్ చేయించారు. దిశ యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్దపు ప్రచారం చేస్తున్నారు. మరి మీహయాంలో దిశయాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు.

## కూటమి ప్రభుత్వంలో నేరాల నియంత్రణకు చర్యలు

కూటమి ప్రభుత్వం వచ్చాక ఆడబిడ్డల మీద ఏ చిన్న సంఘటన జరిగినా ముఖ్యమంత్రి స్వయంగా ఎస్పీతో మాట్లాడి చర్యలకు ఆదేశిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేపట్టి త్వరితగతిన నేరస్తులకు శిక్ష పడేలా చేయడానికి హైకోర్టును కోరుతున్నారని చెప్పారు. జగన్‌రెడ్డి హయాంలో పోలీసు శాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్, యూసీలు ఇవ్వకుండా ఆ డబ్బులను కూడా దారి మళ్లించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ రూ.60 కోట్లు, ఫింగర్ ప్రింట్ సిస్టం కోసం రూ.10 కోట్లు, సీసీ కెమెరాలను పునరుద్ధరించటానికి నిధులు ఇచ్చాం. పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలని చిన్న విషయాలకు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లుగా పోలీసులను నేరాలను అదుపు చేయడం కోసం కాకుండా తెలుగుదేశం, జనసేన నాయకులను వేధించడం కోసం ఉపయోగించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ నాలుగు నెలల కాలంలో ఎక్కడ నేరం జరిగినా 48గంటల్లోనే నేరస్తులను అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు.

## శవరాజకీయం కోసం పరామర్శకు వెళుతున్నారా?

జగన్‌రెడ్డి హయాంలో సొంత నియోజకవర్గంలో నాగమ్మ, రమ్య, అనూష, శ్రీలక్ష్మి తదితరులపై అఘాయిత్యాలు జరిగినప్పుడు వారి కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ఇప్పుడు శవరాజకీయం చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడానికి పరామర్శలకు వెళుతున్నారా అని ప్రశ్నించారు. రమ్య హత్య జరిగినప్పుడు పరామర్శకు వెళుతున్న లోకేష్, తనను అడ్డుకుని ఇబ్బందులు పెట్టిన విషయం గుర్తు లేదా? ఈ నాలుగు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఎవరినీ హౌస్ అరెస్టు చేయలేదు. బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ అప్పుడప్పుడూ విజిటింగ్‌కు రాష్ట్రానికి వచ్చే జగన్‌రెడ్డి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులలో ఉన్నా చంద్రబాబు నిధులిచ్చి పోలీసుశాఖను పటిష్టం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రం కోసం ఏం చేస్తుందో ప్రజలందరూ చూస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ఇంకెంతమంది టీడీపీ నేతలను బలి తీసుకుంటారు?

- జగన్‌రెడ్డి రక్తదాహానికి అంతం లేదా..
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- తిరుపతి జిల్లాలో టీడీపీ నేత హరి ప్రసాద్ దారుణహత్యకు ఖండన
- నిందితులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టీకరణ
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి రక్తదాహానికి ఇంకెంతమంది టీడీపీ నేతలు బలి కావాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం నాంచారంపేటలో టీడీపీ నేత హరిప్రసాద్ దారుణహత్యను పల్లా తీవ్రంగా ఖండిస్తుంచారు. ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు ఛీ కొట్టడంతో జీర్ణించుకోలేని వైసీపీ రౌడీ మూకలు.. టీడీపీ క్యాడర్ పై దాడులు, హత్యలకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. గ్రామంలోని పొలం విషయంలో టీడీపీ వర్గీయులతో గొడవ పడి కక్ష గట్టి హరి ప్రసాద్‌ను హత్య చేశారన్నారు. ఇంట్లో నిద్రపోతున్న హరిప్రసాద్‌పై వైసీపీ నేత రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దాడికి తెగబడి పెట్రోల్ పోసి దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న వారిపైన రాడ్లు, కర్రలతో దాడి చేసి గాయపరిచారు. టీడీపీకి చెందిన కాటయ్య ఇంటిపైనా వైసీపీకి చెందిన మధు, అతని అనుచరులు దాడి చేసి బీభత్సం సృష్టించారన్నారు. రాజకీయ కక్ష సాధింపులు, హత్యా రాజకీయాలు చేయడంలో జగన్ రెడ్డినే వైసీపీ క్యాడర్ ఆదర్శంగా తీసుకుంటోందని దుయ్యబట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పల్లా స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. వైసీపీ రౌడీల దాడిలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు

# విజయవాడ, విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్ట్‌లను పట్టాలెక్కించండి



- విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానించాలి
- అమృత్ - 2 పథకం పనులు కొనసాగించండి
- కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఖట్టర్‌కు మంత్రి నారాయణ ప్రతిపాదనలు
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ (చైతన్యరథం): విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ కోరారు. రెండోరోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి ఖట్టర్‌తో మంగళవారం మంత్రి నారాయణ భేటీ అయ్యారు. ఏపీలో మెట్రో రైలు ప్రాజెక్టులపై సత్వరం నిర్ణయం తీసుకుని వీటిని పట్టాలెక్కించాలని మంత్రి నారాయణ చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలోనే విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో మెట్రో రైల్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసారు. 2015లోనే డీపీఆర్ లు కూడా సిద్ధం అయ్యాయి. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా జరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్టులను ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ ఏడాది తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ ప్రభుత్వం తాజా నివేదికలు సిద్ధం చేసింది. ఢిల్లీలో కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీ సందర్భంగా తాజా ప్రతిపాదనలతో మంత్రి నారాయణ పూర్తి వివరాలు అందించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. మరోవైపు విజయవాడ మెట్రోను రాజధాని అమరావతికి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్ దృష్టికి నారాయణ తీసుకెళ్లారు.

## అమృత్ - 2 పథకం కొనసాగించండి

మరో వైపు అమృత్ - 2 పథకం అమలుపైనా కేంద్రమంత్రి ఖట్టర్, మంత్రి నారాయణ మధ్య కీలక చర్చ జరిగింది. అమృత్ పథకం కింద రాష్ట్రంలోని పలు మున్సిపాల్టీల్లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కొనసాగించలేదు. పైగా అమృత్‌పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన నిధులు కూడా విడుదల చేయకపోవడంతో ప్రాజెక్ట్ మొత్తం నిలిచిపోయింది. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమృత్ పథకం అమలుకు నోచుకోలేదని, ఆ పథకాన్ని ఇప్పుడు కొనసాగించాలని మంత్రి నారాయణ కోరారు. మంత్రి నారాయణ ప్రతిపాదనలకు కేంద్ర మంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ భేటీలో మంత్రి నారాయణతో పాటు టీడీపీపీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ కూడా పాల్గొన్నారు.

# అమూల్.. జగన్... ఓ లవ్‌స్టోరీ!

- వెయ్యి కోట్ల డెయిరీ ఆస్తులు, రూ.4 వేల కోట్లు దోచిపెట్టారు
- రాష్ట్రంలో సహకార డెయిరీలను దెబ్బతీసి లీజుకు ఇచ్చారు
- ప్రజల ఆస్తులను అప్పగించే హక్కు ఎవరిచ్చారు?
- ఆ సంస్థకు ధారాదత్తం చేసిన ఆస్తులను తిరిగి తీసుకోవాలి
- టీడీపీ జాతీయ అధికారి ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



### చెప్పింది వేరు.. చేసింది వేరు

మొదట్లోనే అమూల్ ఆంధ్రాలో మాకు సొంత లాజిస్టిక్స్ లేవు, అంత పాలసేకరణ కష్టమని చెప్పింది. అప్పుడు జగన్‌రెడ్డి ఏం పర్లేదు ప్రభుత్వ సహకారంతో పాలసేకరణ చేద్దామని హామీ ఇచ్చారు. దాదాపు రూ.4000 కోట్ల ప్రజాధనాన్ని జగన్ అప్పనంగా అమూల్‌కు ఇచ్చేశాడు. నామమాత్రపు లీజులతో వేల కోట్ల విలువైన సహకార డెయిరీల ఆస్తులను ఇచ్చేశాడు.. అనేక కారణాలతో మూతపడ్డ సహకార డెయిరీలను రెండేళ్లలో పునరుద్ధరిస్తామని ఎన్నికల హామీలిచ్చి అమూల్ కోసం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. అమూల్‌తో ఒప్పంద అమలు కోసమే 'జగనన్న పాలవెల్లువ' పథకం తెచ్చారు. 2020 జూలైలో రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థతో అమూల్ ఒప్పందం చేసుకున్న అమూల్ 2020 డిసెంబరు 26న సేకరణ మొదలుపెట్టింది.

మంగళగిరి(చైతన్యరథం): అమూల్ మీద ప్రేమో లేక రాష్ట్రంలో మిగతా పాల డెయిరీల వ్యాపారాలను ఆపేయాలని అనుకున్నాడో ఏమో జగన్‌రెడ్డి ప్రభుత్వ ఆస్తులను ఆ సంస్థకు అప్పనంగా కట్టబెట్టాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాక్షి పేపర్ గురించి మేం ఎందుకు మాట్లాడుతున్నామంటే అది ఎప్పుడూ రెండు విషయాలపై మాట్లాడుతుంది.. చంద్రబాబు, తెలుగుదేశంపార్టీ, అప్పుడప్పుడూ హెరిటేజ్ డెయిరీ ఈమూడు తప్పవారికి తిట్టడానికి ఇంకేమి ఉండదని మండిపడ్డారు. ఈ రోజు అందులో హెరిటేజ్‌కు మిల్క్ షేక్ అంటూ రాశారు.. ఎవరి పిచ్చి వారికి ఆనందం అన్నట్లు అన్నీ అందరికీ ఆనందం కాదు..కొందరికి కొన్నింటిపై పిచ్చుంటుంది.. జగన్‌రెడ్డికి అమూల్ పిచ్చి.. ఇది పిచ్చా, ప్రేమ అంటే ప్రేమ అనే పిచ్చి అని అనొచ్చు. మనం లైలా, మజ్ను లాంటి అనేక ప్రేమ కథలు విని ఉంటాం..ప్రేమ అంటే స్త్రీ, పురుషుల మధ్యే కాదు.. సంస్థలకు, వ్యక్తుల మధ్య కూడా పుట్టొచ్చు. ఈ ప్రేమలు ఎలా అంటే ఆస్తులు అంతస్తులు, వేల కోట్లు ధారాధత్తం చేసే స్థాయిలో పుడతాయి. అలాంటి ప్రేమే జగన్‌రెడ్డికి, అమూల్ సంస్థకు మధ్య ఉందని వ్యాఖ్యానించారు. ఇది సాదా సీదా ప్రేమ కాదు..వీళ్ల మధ్య ఉన్న ప్రేమ రూ.4వేల కోట్ల విలువైన ప్రేమ..అధికారం పోయింది కాని లేకుంటే ఇంకా ఎన్ని వేల కోట్లకు పోయేదోనని మండిపడ్డారు.

### అమూల్ కోసం వేల కోట్ల ఆస్తులు ధారాదత్తం

అమూల్ మీద ప్రేమో, అమూల్‌ను ఉపయోగించి ఆంధ్రాలోని మిగతా పాల డెయిరీల వ్యాపారాలన్నీ ఆపేయాలి అనుకున్నాడో తెలియదు కాని కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులు అమూల్‌కు కట్ట బెట్టాడు. అమూల్ సంస్థ ఆంధ్రా, చిత్తూరులో రూ.385 కోట్లు పెట్టుబడి పెడుతుందని జగన్‌రెడ్డి చెప్పాడు.రోజుకు మొదట్లో 10 లక్షల లీటర్లు, అంతిమంగా 1.40కోట్ల లీటర్ల టార్గెట్‌తో పాలు సేకరిస్తుందంటూ రాష్ట్రంలోకి దింపాడు. కానీ నాలుగేళ్ల తర్వాత కూడా 3 లక్షల లీటర్ల పాలను కూడా సేకరించలేదు. మొత్తం 19 జిల్లాల్లో మొదలు పెట్టాలని భావించి చివరకు అతి కష్టం మీద నాలుగు జిల్లాల్లోనే కొంత వ్యాపారం చేశారు. గత ప్రభుత్వంలో మనకొక గొప్ప పశుసంవర్ధక శాఖ మంత్రి ఉండేవారు. ఆయన జగన్‌కు ఒక సలహా ఇచ్చారు.రాష్ట్రంలో రోజూ పాల ఉత్పత్తి 4 కోట్ల లీటర్లు కాబట్టి అందులో సగం గృహ అవసరాలకు పోతే మిగతా సగంలో 26 లక్షలు ఆర్గనైజింగ్ సెక్టారుకు వెళ్తున్నాయి. మరో కోటి 40 లక్షల లీటర్ల పాలను పాడి రైతులు అసంఘటిత రంగంలో తక్కువ రేటుకు అమ్ముకుంటున్నారు. కాబట్టి వీళ్లందరినీ మార్చి అమూల్ డెయిరీకి పాలు పోయిద్దాం.. దాంతో అన్నీ పాల సేకరణ సంస్థలు, సహకార నుంచి ప్రైవేటుసంస్థల వ్యాపారాలను మూయించేద్దామని అప్పలరాజు లెక్క చెప్పారు. అమూల్ నమ్మి ఇందుకు సహకరించింది. సీఎం మనవైపు ఉన్నాడు కదా ముందుకొచ్చింది. అప్పటినుంచి జగన్‌కు, అమూల్ మధ్య లవ్ మొదలైందని తెలిపారు.

### సహకార డెయిరీలను దెబ్బతీసి మరీ...

ఒక పాత సినిమా ఉంది ప్రేమంటే ఇదేరా.. అలాగే అమూల్ కోసం జగన్ ప్రేమంటే ఇదేరా.. చిత్తూరు డెయిరీకి చెందిన దాదాపు 33 ఎకరాల భూమిని అమూల్‌కు లీజ్‌కు ఇచ్చేశారు జగన్. కేవలం ఏడాదికి రూ.కోటికే లీజు ఫీజు. అదీ ఈ ఆస్తులంతా 99 ఏళ్లకు లీజుకు ఇచ్చేశారు. పాపం పనిలో పనిగా చిత్తూరు డెయిరీ అప్పులు రూ.182 కోట్లు తీర్చా రు కూడా. అమూల్‌కు కష్టం రాకుండా చిత్తూరు డెయిరీని జీరో డెఫిసిట్ సంస్థను చేయాలని ప్రయత్నించారు. ఏలూరు, మదనపల్లెలోని 21 బీఎంసీలను కూడా 33 ఏళ్ల పాటు లీజ్‌కు ఇచ్చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 15 కోట్లతో నిర్మించిన యూహెచ్‌టీ ప్లాంట్‌ను కూడా నామమాత్రపు లీజుకు అమూల్‌కు ఇచ్చేశారు. 4,900 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు(బీఎంసీయూలు), 11,690 ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల(ఏఎంసీయూలు) ఏర్పాటుకు రూ.3600కోట్ల ఖర్చుకు అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే రూ.2000 కోట్లు ఖర్చు చేసి (బీఎంసీయూ) నిర్మాణం పూర్తి చేశారు అమూల్ కోసం. కేవలం అమూల్‌కు పాలు పోసేందుకే మహిళా పాడి రైతులతో పాల ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయించారు. 11,800 గ్రామాల్లో మహిళా పాలసేకరణ పేరుతో రూ.250 కోట్లు పెట్టారు. ప్రతి గ్రామానికి 1.50 లక్షలతో యంత్రాలు కొన్నారు. అవన్నీ ఆర్బీకేల్లో వృధాగా పడి ఉన్నాయి. ప్రభుత్వం పాలవెల్లువ పథకం అని చెప్పి పలుశాఖలు యంత్రాంగాన్ని అమూల్‌కు సహాయకారులుగా నియమించారు. అంగన్‌వాడీలకు నందిని మిల్క్ సరఫరా చేసే పాలను సగం కట్‌చేసి అమూల్‌కు అంగన్‌వాడీ సరఫరా కాంట్రాక్ట్ ఇచ్చారు. అదీ లీటర్ రూ.1.25 ఎక్కువ పెట్టి ఇచ్చారు. అదీ కాకుండా రవాణా, పన్నులు ప్రభుత్వమే భరిం చేట్టుగా చేశారు. అంటే లీటర్‌కు రూ.5.75 ఎక్కువ పెట్టి మరీ.. అంటే నందినీ ఏమో అంగన్‌వాడీలకు రూ.57.35 సరఫరా చేస్తే అమూల్‌మాత్రం రూ.63కి సరఫరా చేస్తుందట... దాదాపు రూ.6 ఎక్కువగా ఇచ్చి ప్రేమంటే ఇదే మరి. నెలకు 20 లక్షల ప్యాకెట్లు ఆర్డర్ ఇచ్చారు. అంటే నెలకు కోటి, సంవత్సరానికి రూ.12 కోట్లు. రోజుకు లక్ష లీటర్లు పాల కెపాసిటీ ఉన్న ఒంగోలు డెయిరీని అమూల్ కోసం మూసేశారు. రూ.700 కోట్ల ఆస్తులను పాడుబెట్టారు. పాల పాడి యూనిట్ పాడైపోయింది. ఒంగోలు డెయిరీ విషయంలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో తీసుకునేందుకు అమూల్ వెనుకాడింది. చివరికి నాకోద్దుపో అని చెప్పి అమూల్ వెళ్లిపోయింది. ఒంగోల్ డెయిరీ అటూ ఇటూ కాకుండా అయింది. చేయూత, ఆసరా పథకాల కింద ఇచ్చిన సొమ్ముతో గేదెలు, ఆవులు కొనుగోలు చేసి ఉత్పత్తి చేసిన పాలను అంగన్‌వాడీలకు సరఫరా చేసే అమూల్‌కే అమ్మాలని ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చారు. దాదాపు 4.60 లక్షల మంది చేత ఇలా కొత్త డెయిరీలు పెట్టిం చారు. మదనపల్లి యూహెచ్‌టీ(అల్ట్రా హై టెంపరేచర్) మిల్క్ ప్లాంట్‌ను అమూల్‌కు అప్ప గించారు. నంద్యాల డెయిరీని కూడా అప్పగించే విశ్వ ప్రయత్నాలు చేశారు కాని అది కుదరలేదు. గుంటూరు సంగం డెయిరీని స్వాధీనం చేసుకోవడానికి తెగ ప్రయత్నం చేశా రు. అందులో భాగంగా దానిపై పలు కేసులు పెట్టి చైర్మన్ అయిన ధూళిపాళ్ల నరేంద్రను తప్పుడు కేసులతో జైలుకు కూడా పంపించారు. నాలుగేళ్లలో సహకార డెయిరీలు అయిన విశాఖ, సంగం, కృష్ణా, ఒంగోలు డెయిరీలను అమూల్‌కు అప్పగించేందుకు జగన్ తెగ ప్రయత్నించారు. వైసీపీవారికి చెందిన ఉత్తరాంధ్ర పెద్ద డెయిరీ విశాఖడెయిరీకి మాత్రం మినహాయింపు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పాడి పరిశ్రమాభివృద్ధిసంస్థ పరిధిలోని వివిధ డెయిరీలకు రూ.3 వేల కోట్లకు పైగా విలువైన ఆస్తులు,700ఎకరాల దాకా భూములు ఉన్నాయి. రాజమహేంద్రవరం,కొత్తపల్లి, కంకిపాడు, ఒంగోలు, అనంతపురం, పులివెందులలో పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ డెయిరీలు ఉన్నాయి. కాలక్రమేణా ప్రతి ఆస్తిని అమూల్‌కు ఇస్తే ఎలా ఉంటుందని జగన్ ఆలోచన చేశారు. రాష్ట్రంలోని సహకార డెయిరీల్లో 141 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, 8 ప్రాసెసింగ్ యూనిట్లు, 2 మిల్క్ చిల్లింగ్ సెంటర్లు, మదనపల్లెలో యూహెచ్‌టీ ప్లాంటు, ఒంగోలులో 3వేల టన్నుల పాలపొడి ప్లాంటు ఉన్నాయి. వీటన్నింటి విలువ రూ.5 వేల కోట్ల వరకూ ఉండగా కేవలం రూ.3.38 కోట్ల లీజుతో ఆమూల్‌కు ఇవ్వడానికి జగన్ ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నించిందని ధ్వజమెత్తారు.

### అమూల్ కోసం ప్రభుత్వ అధికారులను భాగం చేశారు

పశుసంవర్ధక శాఖ ఉద్యోగులను అమూల్ కోసం పాల సేకరణలో పూర్తిగా భాగం చేశారు. గ్రామ సచివాలయ పరిధిలోని యానిమల్ అసిస్టెంట్లను అమూల్ కోసం వినియోగించారు. డెయిరీ డెవలప్‌మెంట్ కార్పరేషన్ ఉద్యోగులను వారాల పాటు జిల్లా వ్యాప్తంగా అమూల్‌కే పాలు పోసేలా ఒప్పించేందుకు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయించారు. చిత్తూరులో పారిశుధ్య కార్మికులను వారి విధులు మానేసి అమూల్‌కు లీజ్‌కు ఇచ్చిన చిత్తూరు డెయిరీ వారితో పనులు చేయించారు. ఇన్ని చేసిన జగన్ తన ఎన్నికల హామీ అయిన లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తానని మేనిఫెస్టోలో ప్రకటించి మరచిపోయారని మండిపడ్డారు.

### పాలసేకరణ జరగకపోతే భూములు, ఆస్తులు ఇచ్చేయాలి కదా?

రూ.500 కోట్లు పైగా పెట్టుబడి పెడతానని చెప్పి పైన చెప్పిన ఆస్తులను కొన్ని 99 ఏళ్లు, కొన్ని 33 ఏళ్లకు చొప్పున వెయ్యి కోట్లకు పైగా ఆస్తులను లీజుకు రాయించుకున్న వివిధ డెయిరీ ఆస్తుల సంగతేమిటి? అని ప్రశ్నించారు. ప్రజల ఆస్తులు తన సొంత ఆస్తుల్లాగా అమూల్ సంస్థకు ధారాదత్తం చేసే హక్కు జగన్‌కు ఎక్కడిది? అమూల్ పెడతాను అన్న పెట్టుబడిలో ఐదు శాతం కూడా ఇప్పటి దాకా పెట్టలేదు. అమూల్ సహకార రంగంలో 1992 కేంద్ర చట్టం ప్రకారం నడిచే ఒక వ్యాపార సంస్థ. లీజ్‌కు ఇచ్చిన ఆస్తులను తిరిగి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఆస్తులను జగన్ తన సొంత ఆస్తుల లాగా ఎలా ఇచ్చారు? పరిశ్రమ పెడతాను అంటే భూమి ఇవ్వవచ్చు కాని ఇలా పాల సేకరణకు కోసం ఆస్తులు లీజ్ కి ఇచ్చేస్తారా? వివిధ డెయిరీల ఆస్తుల ఎందుకు ఇచ్చారు? భవిష్యత్తులో రైతులకు లాభం జరుగుతుందని అమూల్ కంపెనీ పరంగా హామీ ఇస్తుందా? అమూల్ పెడుతాను అన్న పెట్టుబడికి, లీజ్‌కు తీసుకున్న ఆస్తులు సరైన నిష్పత్తిలోనే ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఏ రకమైన పెట్టుబడులు పెట్టని అమూల్‌కు ధారాదత్తం చేసిన ఆస్తులను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వన్యప్రాణుల వేటగాళ్లపై కఠిన చర్యలు

- వేట ఘటనలపై నివేదిక ఇవ్వాలి
- చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుతల వేటపై సమగ్ర విచారణ చేపట్టాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం



అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుత పులులను చంపుతున్న ఘటనలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. చిరుత పులిని దారుణంగా చంపిన ఘటనపై మంగళవారం సాయంత్రం అటవీ శాఖ ఉన్నతాధికారుల నుంచి వివరాలు తీసుకొన్నారు. చిరుతను చంపడంపై ఆవేదన వ్యక్తం చేశారు. చిరుతపులి గోళ్ల కోసం నాలుగు కాళ్లను విరిచేశారని, దాని దంతాలు కూడా తొలగించారని తెలుసుకొని ఇది అమానవీయమైన, మనసును కలిచివేసే నేరం.. అత్యంత హేయమైన చర్య అని పవన్‌కల్యాణ్ అన్నారు.కౌండిన్య అభయారణ్యం,తాళ్ళమడుగు అటవీ ప్రాంతంలో చిరుతల అనుమానాస్పద మరణాలపై పకడ్బందీగా విచారణ చేసి నేరస్తులను గుర్తించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అన్ని వన్యప్రాణుల వేట ఘటనలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని వన్యప్రాణి విభాగం అధికారులను ఆదేశించారు. వన్య ప్రాణులను వేటాడుతూ, వాటి అవయవాలతో వ్యాపారాలు చేసేవారిని ఏ మాత్రం ఉపేక్షించవద్దని, కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్‌లో వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ లాంటి నేరాలను సహించబోమని నేరగాళ్లకు బలమైన సంకేతాలు వెళ్ళేలా కేసులు పెట్టి, చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

# ఎంఎస్ఎంఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- సెంట్రల్ ఫండింగ్‌తో ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించాలి
- అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపు
- ఎంఎస్ఎంఈ జిల్లా అధికారులతో సమావేశం
- ఎన్టీఆర్ జిల్లా 2024-25 జాబ్ క్యాలెండర్ విడుదల



విజయవాడ(చైతన్యరథం): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఈ) ద్వారా అందించే పథకాల పట్ల ప్రజలకు అవగాహన పెంచాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపు ఇచ్చారు. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదంతో కేంద్ర నిధులతో ఎంటర్ ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎంఎస్ఎంఈ విభాగం అధికారులతో ఎంపి కేశినేని మంగళవారం సమావేశం నిర్వహించారు. విజయవాడ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన జాబ్ క్యాలెండర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ విడుదల చేశారు. అనంతరం పార్లమెంటు నియోజకవర్గంలోని జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అమలు జరుగుతున్న ఎంఎస్ఎంఈ పథకాలపై, ముఖ్యంగా కేంద్ర పథకాలపై ఎంపీ కేశినేని సమీక్ష నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ఎంఎస్ఎంఈ స్కీమ్స్‌పై అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సుల్లో ఎంఎస్ఎంఈ పథకాలు వినియోగించుకుని ఎంటర్ ప్రెన్యూర్స్‌గా రాణిస్తున్న వారి విజయగాథలను ప్రజలకు వివరించాలని సూచించారు. యూనిట్ స్థాపన, ఉత్పత్తుల మార్కెటింగ్, ముఖ్యంగా బ్యాంక్ రుణం ఎలా తీసుకోవాలి, తిరిగి ఎలా చెల్లించాలనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెలలో విజయవాడ నియోజకవర్గంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాగా కేంద్రం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు చేకూరే లబ్ధిని ఎంపీ కేశినేని శివనాథ్‌కి అధికారులు వివరించారు.

గ్రామీణ నిరుద్యోగ యువత (18-35 సంవత్సరాలు)కి మార్కెట్ ఆధారిత నైపుణ్య అభివృద్ధి ప్రోగ్రామ్‌ల్లో ఎంతమందికి శిక్షణ ఇచ్చారు, శిక్షణ పొందిన వారిలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారనే వివరాలను ఎంపీ కేశినేని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాకు తన వంతు సహకారం అందిస్తానని అధికారులకి ఎంపీ హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో విజయవాడ కేవీఐసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రీప్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ జనరల్ మేనేజర్ సాంబయ్య, జిల్లా ఎల్డీఎం ప్రియాంక, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి విక్టర్ బాబు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులందరికీ పరిహారం జమచేస్తాం

- ఇప్పటి వరకు లక్షా 44 వేలకు పైగా బాధితుల ఖాతాల్లో రూ.235.72 కోట్లు జమ
- పరిశీలనలో 2,478 దరఖాస్తులు
- రేపటిలోగా బాధితులందరికీ నష్టపరిహారం అందించేలా చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనా స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): విజయవాడ నగరం, పరిసర ప్రాంతాల్లో ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనా తెలిపారు. ఇప్పటి వరకు 1 లక్ష 44 వేల 672 మంది బాధితుల ఖాతాల్లో రూ. 235కోట్ల 72 లక్షల నగదు జమచేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న 2,478 దరఖాస్తులను పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

అధిక వర్షాలు, బుడమేరు వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లింపుపై మంగళవారం విజయవాడ నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఆర్‌వో వీ శ్రీనివాసరావుతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో వరద బాధితులకు నష్ట పరిహారం చెల్లింపులో భాగంగా హౌసింగ్, ఎంఎస్ఎంఇ, వాహనాలు, తదితర విభాగాలకు సంబంధించిన పరిహారం కింద 1లక్ష 44 వేల 672 మంది బాధితులకు 235 కోట్ల 72 లక్షల రూపాయల నగదు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. 179 గ్రామ వార్డు సచివాలయాల్లో వరద గణన జాబితాల ప్రచురణతో పాటు అదనంగా వచ్చిన దరఖాస్తులను పీబీఆర్ఎస్ ఫ్లడ్ మాడ్యూల్‌లో నమోదు చేశామన్నారు. ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాలకు నేరుగా పరిహారం జమ చేశామన్నారు. బ్యాంకు ఖాతాలు అనుసంధానం కాని 476 ఖాతాలను అనుసంధానం చేసి చెల్లింపుల ప్రక్రియ జరిపేలా చర్యలు తీసుకున్నామన్నారు. వీటితో పాటు ఇంకా పెండింగ్‌లో ఉన్న 2,478 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 24వ తేదీలోగా దరఖాస్తులను పరిష్కరించి అర్హులైన బాధితుల ఖాతాలకు నష్ట పరిహారం మొత్తాన్ని జమ చేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి బాధితునికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఏ ఒక్కరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం తప్పనిసరిగా అందుతుందన్నారు. బాధితుల్లో ఏ కుటుంబం కూడా పరిహారం అందకుండా మిగిలిపోకూడదనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 24వ తేదీలోపు బాధితుల ఖాతాల్లో ఆర్థిక సహాయం మొత్తాన్ని జమచేసేలా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నష్ట పరిహారం అందిస్తామని ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనా తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ
- ఉమ్మడి అనంతపురం జిల్లాను ముంచెత్తిన భారీ వర్షాలు
- అనంతపురం నగరంలో నీటమునిగిన కాలనీలు
- పుట్టపర్తి వద్ద ఉధృతంగా చిత్రావతి


నీట మునిగిన అనంతపురం శివారు కాలనీ

ధర్మవరం (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లాలో వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు పొంగిపొర్లుతున్న ధర్మవరం చెరువుతోపాటు గోట్లూరు చెరువు, కనగాని పల్లి చెరువుల్ని మంత్రి సత్యకుమార్ కార్యాలయ సిబ్బంది మంగళవారం పరిశీలించారు. ధర్మవరం మండలం నడిమిగడ్డపల్లి తండాలో వి.అప్పనాయక్ అనే రైతు 5 ఎకరాలలో సాగుచేసిన ద్రాక్ష తోట, దర్శనమల, ఏలుకుంట్ల, ముదిగుబ్బ, నర్సింపల్లి గ్రామాల్లో చాలావరకు పంటలకు నష్టం వాటిల్లిన విషయాన్ని ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి ఆయన కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో సంప్రదింపులు జరిపారు. ఈ వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పలుచోట్ల రైతులు సాగుచేసిన పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో, నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారందరికీ ప్రభుత్వం తరపున సాయం చేసి ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**ఉమ్మడి అనంతలో వరద విలయం**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షాలు కురిసాయి. అనంతపురం నగర శివారు కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. అనంతపురం నగరానికి అనుకుని ఉన్న పండ మేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతికి వాగుకు ఇరువైపులా ఉన్న కాలనీల్లోకి నీరు చేరుకుంది. కాలనీలు పూర్తిగా నీట మునిగా యి. గత 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, ఎన్నడూ కూడా ఇలా ఇంత పెద్ద ఎత్తున వరద నీరు రాలేదని పలు కాలనీలవాసులు తెలిపారు. భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం అందుతోంది. సామాన్లు, బట్టలు, తిండి గింజలు సైతం నీటిపాలయ్యాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. వరద ప్రవాహం పెరగడంతో ప్రజలు ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం ఎదురుచూశారు. వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పండమేరుకు వరద పోటెత్తడంతో ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ పూర్తిగా నీట మునిగింది. మరో వైపు కనగానపల్లి మండలం ముక్తాపురం చెరువు అలుగు పారడంతో జాతీయ రహదారి పైకి వర్షపు నీరు చేరింది. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక పెట్రోల్ బంక్ లోకి నీరు చేరింది. కనగానపల్లి చెరువు కట్ట తెగి వరద పండమేరులోకి ఉధృతంగా ప్రవహిస్తోంది. పండమేరు వాగు ఉధృతితో హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పుట్టపర్తి వద్ద చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గత రెండున్నర దశాబ్దాల కాలంలో ఎప్పుడూ లేనివిధంగా చిత్రావతిలో నీరు పారుతోంది.

# ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు చెల్లింపులు

**- మంత్రి నాదెండ్ల మనోహర్**

ఏలూరు (చైతన్యరథం): రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠినమైన చర్యలుంటాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఏలూరు ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన తర్వాత తొలిసారిగా మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాలు వ్యవస్థలను వ్యక్తిగత అవసరాలకు, వారి స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రైతులకు రూ.1674 కోట్ల మేర ధాన్యం కొనుగోళ్ల బకాయిలు వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. ఆ బకాయిలు తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము చేసేలా విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. మొదటి రకం ధాన్యానికి మద్దతు ధర రూ. 2350లకు కొంటామని తెలిపారు. రైతులకు నచ్చిన రైస్ మిల్లుల్లో ధాన్యాన్ని అమ్ముకోవచ్చని వెల్లడించారు. గోనెసంచులు, హమాలీ, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరించి రైతుల ఖాతాలో డబ్బులు వేస్తుందని మంత్రి నాదెండ్ల తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 57వేల మెట్రిక్ టన్నులకు పైగా



అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. రేషన్ బియ్యంలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

చైతన్యరథం



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

◆కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి

కురుపాం (చైతన్యరథం): కురుపాం మండలం, మొండెంఖల్లు గ్రామ పంచాయితీలో మంగళవారం కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఈ కార్యక్రమంతో ప్రజలు నేరుగా తమ సమస్యలను విన్నవించుకోవచ్చని, మాదృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంతవరకు అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. అలాగే వెంటనే పరిష్కారం కాని సమస్యలను సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఏజెన్సీలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు భారతి, నాయకులు రంజిత్ కుమార్ నాయక్, కదాయి, బెజ్జిపురపు శంకర్, సుబ్బలక్ష్మి, మంజువాణి, భగవాన్, యువరాజ్, గౌరి శంకర్, తిరుపతి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదులో పాలకొండను ప్రథమ స్థానంలో నిలపాలి

◆కార్యకర్తలకు పిలుపునిచ్చిన టీడీపీ మహిళా నేత పడాల భూదేవి

పాలకొండ (చైతన్యరథం) : సభ్యత్వ నమోదు విషయంలో ప్రతి కార్యకర్త చొరవ చూపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి పిలుపునిచ్చారు. మంగళవారం పాలకొండ టౌన్ మాజీ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో తూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి మాట్లాడుతూ... రాష్ట్రంలోనే మన నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో జరగాలన్నారు. అందుకు ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని, అలాగే ఎవరైన కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందించడం జరుగుతోందన్నారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు,క్లస్టర్, యూనిట్, బూత్ లెవెల్ నాయకులు, అభిమానులు, చొరవ తీసుకుని గ్రామంలో క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రతి కుటుంబాన్ని మన సభ్యత్వం చేయించి వారి కుటుంభం సభ్యులకు విద్య, వైద్యం,ఉపాధి లో సహకారం అందేటట్లు చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వీరఘట్టం, పాలకొండ మండలాల నుండి సీనియర్ నాయకులు, కార్యకర్తలు క్లస్టర్, బూత్ నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

◆ధర్మవరం పట్టణంతో పాటు రూరల్ ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటన

ధర్మవరం (చైతన్యరథం): భారీ వర్షం కారణంగా ధర్మవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టం జరిగిన ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని పార్థసారథి నగర్, దుర్గా నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ తో కలసి వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల చెట్లు కూలి ఇళ్లపై పడటంతో చాలా ఎక్కువ నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. మరోవైపు మగ్గం గుంతల్లోకి నీరు వచ్చి వేల రూపాయలు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలకు అపార నష్టం, ఆస్తి నష్టం వాటిలిందన్నారు. ధర్మవరం రూరల్ ప్రాంతంతో పాటు ముదిగుబ్బ ప్రాంతంలో పెద్ద ఎత్తున పంటలకు నష్టం జరిగిందన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇంకా వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని శ్రీరామ్ సూచించారు.



# వైసీపీ కవ్వింపు చర్యలు మానుకోవాలి

◆సహనానికి కూడా హద్దులుంటాయి

◆రౌడీలు, గుండాలకు రాష్ట్రంలో స్థానం లేదు : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

గూడూరు (చైతన్యరథం): వైసీపీ నాయకుల కవ్వింపు చర్యలు మానుకోవాలని, ఇకపై వారి చర్యలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మా అధినేత చంద్రబాబునాయుడు సూచనల మేరకు పార్టీ విధానాలకు కట్టుబడి ఉన్నామని, సహనానికి కూడా హద్దులు ఉంటాయని అన్నారు. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో కూడా వైసీపీ ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, నాడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుశారంగా ప్రవర్తించబట్టే నేడు ఆపార్టీ ఎందుకు పనికిరాకుండా పోయిందన్నారు. గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం ముత్యాలపాడు పంచాయతీ నాంచారంపేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మల్లారపు హరిప్రసాద్‌ను వైసీపీకి చెందిన కార్యకర్తలు కిరాతకంగా హత్య చేయడం దారుణమన్నారు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు పరామర్శించి ఘటన సంబంధించిన



వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ కార్యకర్తలు, నాయకులు బరితెగించి ప్రవర్తిస్తున్నారని, కావాలని గొడవలు పెట్టుకుంటూ, ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలకు పాల్పడుతూ అరాచకం సృష్టించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వంలో రౌడీలు, గుండాలకు రాష్ట్రంలో స్థానం లేదని హత్యకు పాల్పడిన వారిని ఖచ్చితంగా శిక్షించి తీరతామని, చనిపోయిన కార్యకర్త కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించిన నేతలు హరిప్రసాద్ కు నివాళులర్పించారు.

# యూజీడీ, సైడు కాలువల సమస్యలను పరిష్కరిస్తాం

◆ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టీకరణ

◆10వ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

విజయవాడ (చైతన్యరథం): వైసీపీ చేతకాని పాలన వల్లనే నియోజకవర్గంలో యూజీడీ, సైడు కాలువలు స్థంభించి ప్రజలు అవస్థలు పడుతున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో ఏనాడూ కనీసం పూడికను కూడా కాలువల్లో నుంచి తీయలేదన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ న్యూ పోస్టల్ కాలనీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మంగళవారం ఉదయం పర్యటించారు. కాలనీలోని, 2,3 రోడ్డులో సైడు కాలువల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మురుగునీటి కాలువలు, స్ట్రామ్ వాటర్ అస్తవ్యస్థంగా తయారు చేశారన్నారు. వైసీపీ పాలనలో తూర్పు నియోజకవర్గ పరిధిలో మురుగు కాలువలో చెంచాడు పూడిక కూడా తీయలేదన్నారు. టీడీపీ హయంలో కేంద్రమంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు చొరవ తీసుకుని విజయవాడ నగరానికి కేటాయించిన స్ట్రామ్ వాటర్ నిధులను నగరంలో ఖర్చు చేయకపోగా ఆ నిధులను మళ్ళించారని మండిపడ్డారు. ఎల్అండ్ టీ కంపెనీ చేపట్టిన పనులను కాంట్రాక్టర్లను బెదిరించి పారిపోయేలా వైఎస్సార్సీపీ నాయకులు



చేశారని అన్నారు. కార్పొరేషన్ సిబ్బంది సిల్ట్ తీయడానికి జెట్ ఇంజన్లను ఐదు సంవత్సరాల్లో ఒక్క సారి ఉపయోగించకపోవడంతో కొద్ది పాటి వర్షానికే రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. అందువల్లనే తమ ప్రభుత్వం డ్రైనేజీ, మురుగునీటి కాలువలను శుభ్రం చేయడానికి నిర్ణయించామని, అందులో భాగంగానే మొదటి సారిగా ఈ డివిజన్లో పూడిక తీయించే పనులు చేపట్టామని చెప్పారు. ఇక్కడ కాలువలో ఉన్న రెండు విద్యుత్ స్తంభాలను తొలగించాల్సి ఉందని, వాటిని తొలగించడానికి రూ.10 లక్షల వ్యయం అవుతుందని, ప్రభుత్వం నుంచి వస్తే సరే లేకపోతే తాను, స్థానిక కార్పొరేటర్, స్థానిక పెద్దలు కలిపి ఈ నిధులను సమకూర్చి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు.

# గుడివాడ నియోజకవర్గంలో కాలువల అభివృద్ధికి రూ.7.73 కోట్లు మంజూరు

◆అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ఐదేళ్లుగా కాలువల్లో పూడికతీత పనులు చేయకపోవడంతో రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతులకు ప్రయోజనం చేకూరేలా... కాలువలను అభివృద్ధి చేయాలని టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల అభివృద్ధికి రూ.7.73 కోట్ల నిధులు మంజూరైనట్లు రాము వెల్లడించారు. ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై అధికారులతో.... మంగళవారం ఎమ్మెల్యే రాము తన స్వగృహంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెహ్రాలి, మోటూరు ఛానల్, భూమికోడు తదితర కాల్వలు, డ్రైన్లలో జరగనున్న అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే రాముకు అధికారులు వివరించారు. పూర్తి నాణ్యతతో కాలువల్లో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఇటీవల జరిగిన పనులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేయగా... నిర్లక్ష్యపూరితంగా అభివృద్ధి పనులు చేస్తే సహించేది లేదని, బాధ్యతతో పనులు చేపట్టాని అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

## క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం

◆అండర్ 14, 17 కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. మంగళవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో జీ.వి.జె బాయ్స్ హై స్కూల్ నందు ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాఠశాలల అండర్ 14 /అండర్ 17 బాలికలు, బాలుర కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా ఏకాగ్రతను పెంపొందిస్తాయని, క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వర రావు నాయకులు పిటాని శ్రీనాథ్, చిట్టూరి రమేష్, చెన్న బాలకృష్ణ, కట్టా నవీన్ మరియు వివిధ పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు, స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.



